మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 201 | సోమవారం 23 జూన్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-





## ఎమ్మెల్సీ కవితకు అండగా ఉందాం..

### బీసీలకు ఆర్.కృష్ణయ్య పిలుపు

బీసీల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీసీలందరూ అండగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, పోరాటం కూడా చేస్తున్నారని కొనియాడారు.

2లో

## వర్షాకాలంలోనూ మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుంది



### ఆపరేషన్ కగార్‌పై అమిత్ షా సంచలన ప్రకటన

ఆపరేషన్ కగార్ పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా మరో కీలక ప్రకటన చేశారు. రానున్న వర్షాకాలంలోనూ మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటన కోసం నేడు ఛత్తీస్‌గఢ్ చేరుకున్న అమిత్ షా.. రాయపూర్ అటల్ నగర్లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2026 నాటికి మావోయిస్ట్ ముక్త్ భారత్ ను సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- 33,600 కోట్ల కొత్త సంక్షేమ పథకాలు కొనసాగింపు
- అన్ని శాఖలకు సమాన బడ్జెట్ పంపిణీ అవసరం
- పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పూర్తి చేయండి
- రాబోయే 10 రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించండి

- అధికారులకు సూచనలు



## విద్య, వైద్యం వ్యవసాయమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### : మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యంతోపాటు వ్యవసాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వరరావు .. విద్య వైద్యం, వ్యవసాయంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం విద్య, వైద్యం, వ్యవసాయం అని, ఇవి ప్రజలకు చేరవేయడంలో కలెక్టర్లదే పూర్తి బాధ్యత అని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



## గ్రామ పంచాయతీల అభివృద్ధి నిలిచిపోయింది

### మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ

- గ్రామ పంచాయతీల నిధులు వెంటనే విడుదల చేయండి
- పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాల లేని దుస్థితి
- ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించండి
- గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలి - వానాకాలం ముందస్తు చర్యలు చేపట్టండి

నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కు లేఖ రాశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని గుర్తుకు చేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారని తెలిపారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయన్నారు. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయని ఆరోపించారు. చివరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చిందన్నారు.



## ఫోన్ ట్యాప్ అయిన 650 మంది పేర్లను బహిర్గతం చేయాలి

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి నేర చరిత్ర
- ఫోన్ ట్యాపింగ్ లో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయం
- స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం జరగలేదు

## ఇరాన్ సంచలన నిర్ణయం.. హోర్ముజ్ జలసంధి క్లోజ్..

### భారీగా పెరగనున్న చమురు ధరలు



ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. హోర్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ నిర్ణయం తీసుకుంది. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడుల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. దీంతో.. ప్రత్యామ్నాయ మార్గాలపై భారత్ దృష్టి సారించింది.


## తెలంగాణ ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నాడు

### : ఈటల రాజేందర్



## నేటి మాట

జీవితం నేర్పే అనుభవాల పాఠాలని ప్రపంచ పాఠశాలలో సక్రమంగా నేర్చుకోగలిగే మనిషి,తన చక్కటి జ్ఞానసముపార్జన సాయంతో ముందడుగులు వేయగల్గుతాడు



- మహాత్మాగాంధీ

## వైఎస్సార్ కృష్ణాని దోచుకెళ్లాడు.. చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు

### - ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

- బనకచర్ల ప్రాజెక్టుపై బండి సంజయ్, రేవంత్ వ్యాఖ్యలపై మండిపడిన జగదీశ్ రెడ్డి
- తెలంగాణ జలాలపై దాడిని బీఆర్ఎస్ తట్టుకోదు.. కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధం
- తెలంగాణను కాపాడినది కేసీఆర్ మాత్రమే.. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ తెలంగాణ ద్రోహి పార్టీలు
- రేవంత్ సీఎం పదవికోసం తెలంగాణని అమ్ముతున్నాడు..
- కేసీఆర్‌ని జైల్లో పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకల్ని మించి మరోకరు పోటీ పడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్‌ని జైల్లో పెట్టడం ఎవరి తరం కాదు – ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



## రప్పా రప్పా ఎందుకోసం




- ఏం చేయాలనుకుంటున్నారు..?
- ప్రభుత్వానికి శాంతి భద్రతలపై చిత్తశుద్ధి ఉంది
- బీఆర్ఎస్ పోస్టర్ల ప్రదర్శనపై మంత్రి పొంగులేటి ఫైర్

## వైఎస్సార్ కృష్ణాని దోచుకెళ్లాడు.. చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు :

బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రూపంలో మరోసారి తెలంగాణ జలదోపిడికి గురవుతుంది. గతంలో రాజశేఖర్ రెడ్డి కృష్ణాని దోచుకపోతే.. నేడు చంద్రబాబు గోదావరిని దోచుకుంటున్నాడు. కాంగ్రెస్, తెలుగుదేశం రెండూ తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీలే. ఆ రెండిటి కలయికలో పుట్టిన హైబ్రిడ్ కలుపు మొక్క రేవంత్ రెడ్డి. అటువంటి వ్యక్తి మనకు ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టకరం అని మండిపడ్డారు.

నదులు ఎక్కడ ఉన్నాయో తెలియని రేవంత్.. ఇక్కడ దేనినైనా అమ్మడానికి వెనకాడట్లేదు. తన స్వార్థం కోసం ఎంతటి దుర్మార్గానికైనా దిగజారుతున్న నాయకుడు రేవంత్ రెడ్డి. కృష్ణ ఎప్పుడో కృష్ణార్పణం.. ఆంధ్రార్పణం అయింది.. 350 టీఎంసీల ప్రాజెక్టును కట్టి రాజశేఖర్ రెడ్డి దుర్మార్గంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతుంటే ఆనాటి కాంగ్రెస్, టిడిపి నాయకులు నోరు మెదపలేదు. ఈనాడు గోదావరిని కూడా దోచుకుపోతుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి కూడా నోరు మెదపని దుస్థితి. మన నీళ్లు మనం వాడుకోవడానికి చంద్రబాబు అనుమతి అవసరమా..? రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం కోసం తెలంగాణ మొత్తం దోచుకుపోయినా స్పందించడా..? ఈ దారుణాన్ని బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సహించదు.. కేసీఆర్ మరో ఉద్యమం చేస్తే తప్ప తెలంగాణ జలదోపిడిని ఆపలేం అని జగదీశ్ రెడ్డి చెప్పారు.

కృష్ణా, గోదావరి నదుల్లో మనకున్న వాటాను కేసీఆర్ తప్పకుండా కాపాడుతాడు.. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ మరో పోరాటానికి సిద్ధమైతది. అభివృద్ధిలో అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోతే తప్ప పాలించడం మీ వల్లకాదు. ప్రాంతీయేతరుడు ద్రోహం చేస్తే ప్రాంతం అవతలికి పారద్రోలదాం.. ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఇక్కడనే పాతిపెడదామన్న కాళోజీ మాటలను తెలంగాణ నిజం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడడానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఉన్నారు. రేవంత్ నాటకాన్ని.. చంద్రబాబు ద్రోహాన్ని బయటపెట్టి తెలంగాణ హక్కుల్ని కాపాడుకుంటామని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

బండి సంజయ్, రేవంత్ రెడ్డి వీళ్లంతా తెలంగాణ ద్రోహులే.. వీళ్లలో ఏ ఒక్కరికి తెలంగాణ ప్రజల పట్ల, అభివృద్ధి పట్ల సోయి లేదు. ఈ దేశంలో జాతీయ పార్టీలు ఎప్పుడూ తెలంగాణకు న్యాయం చేయలేదు. ఆ తర్వాత వచ్చిన తెలుగుదేశం పార్టీ ఇంకా పెద్ద ద్రోహం చేసింది. తెలంగాణ హక్కుల్ని, అస్తిత్వాన్ని కాపాడింది కేవలం బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మాత్రమే. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలను ఇస్తే మనకిచ్చిన రిటర్న్ గిఫ్ట్ బనకచర్ల రూపంలో చంద్రబాబుకు గోదారి నీళ్లను దోచిపెట్టడం. బిజెపి, కాంగ్రెస్ వాళ్ళకు పదవుల సోయి తప్ప తెలంగాణ ప్రజల పట్ల సోయున్న వాళ్ళెవరూ లేరు. కేసీఆర్ని జైల్లో పెట్టేందుకు కాంగ్రెస్, బిజెపి ఒకల్ని మించి మరోకరు పోటీ పడుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కేసీఆర్ని జైల్లో పెట్టడం ఎవరి తరం కాదు. 11 ఏళ్ల నుంచి ఈడీ, ఐటీ, ఏసీబీ, సిఐడిలు కేసీఆర్ పై డేగ కళ్ళు వేసుకొని చూసినయి. అందరి కుట్రలను తిప్పికొట్టి తెలంగాణను దేశంలోనే నెంబర్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ది. ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారిపైనా మూడున్నర వేలకు పైగా కేసులు పెట్టింద్రు. ఎవరెన్ని కుట్రలతో కేసులు పెట్టినా భయపడేది లేదు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరి చైతన్యంతో మరో ఉద్యమం తప్పదు అని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి నిలిచిపోయింది.. మంత్రి సీతక్కకు హరీశ్‌రావు లేఖ

మొదటి పేజీ తరువాయి

చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రిక్వెస్ట్ చేశారు. "అభయహస్తం" మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు.

వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలని కోరారు. గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతేడాది నవంబర్ లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని వారికి వెంటనే వేతనాలు విడుదల చేయాలని లేఖలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు అండగా ఉందాం..

## బీసీలకు ఆర్.కృష్ణయ్య పిలుపు



బీసీల కోసం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీసీలందరూ అండగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారని, పోరాటం కూడా చేస్తున్నారని కొనియాడారు. బీసీల కోసం అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు.బీసీలు కూడా కవితకు మద్దతివ్వడంతో పాటు ఆమె పోరాటానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. బీసీలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వంబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని కృష్ణయ్య మండిపడ్డారు. బీసీలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని కమిట్మెంట్‌తో పోరాటం చేయకపోతే చాలా ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గుతాయని చెప్పారు. బీసీ కాకపోయినా కవిత మన కోసం పోరాటం ప్రారంభించారని, కేవలం మన కోసం పులి మీద స్వారీకి సిద్ధమయ్యారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఆమె చేసే పోరాటాన్ని ఎవరూ తప్పుపట్టొద్దని కోరారు. అందరం ఐక్యంగా ఉద్యమం చేస్తేనే.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు దిగి వస్తాయని చెప్పారు. జూలై 17న జరిగే జాగృతి రైల్ రోకోకు కచ్చితంగా మద్దతు ఇస్తామని ఎమ్మెల్సీ కవితకు ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నాడు : ఈటల రాజేందర్

మొదటి పేజీ తరువాయి

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధైర్యంగా నిలిచి, భారతదేశంలో కోవిడ్ వ్యాక్సిన్ల తయారీని ప్రోత్సహించి, దేశాన్ని రక్షించారని అన్నారు. వ్యాక్సిన్ ఉత్పత్తిలో భారత్‌ను అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని... ఈ యాత్రలో భాగంగా పీఎం-కిసాన్, ఉజ్వల యోజన వంటి పథకాలు పేదలకు, రైతులకు, మహిళలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ బలపడుతోందని తెలిపిన ఈటల రాజేందర్.. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అవినీతి, అసమర్థ పాలనకు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## ఇరాన్ సంచలన నిర్ణయం.. హార్ముజ్ జలసంధి క్లోజ్.. భారీగా పెరగనున్న చమురు ధరలు

మొదటి పేజీ తరువాయి

రష్యా, అమెరికా నుంచి చమురు దిగుమతి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని భారత్ నిర్ణయించింది. ఇరాన్?లోని హార్ముజ్ జలసంధి ప్రపంచ చమురు మార్కెట్?కు జీవనాడి లాంటిది. హార్ముజ్ జలసంధి మీదుగా భారత్ చమురు దిగుమతి చేసుకుంటున్న సంగతి తెలిసిందే. రోజుకు 20 లక్షల బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకుంటుండటం గమనార్హం.

ఇరాన్‌లోని అణు కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయెల్?తో పాటు అమెరికా కూడా ఇరాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. 'ఆపరేషన్ మిడ్?నైట్? హామర్' పేరుతో అమెరికా చేసిన ఈ ఆపరేషన్?లో ఇరాన్?లోని మూడు అణు కేంద్రాలను అమెరికా ధ్వంసం చేసింది.

ఫోర్డో, ఇస్ఫహాన్, నటాంజ్ అణు కేంద్రాలపై ఆదివారం తెల్లవారుజామున దాడులు జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వానికి సంబంధించిన %×=చీూ% వార్తా సంస్థ ధృవీకరించింది. ఇరాన్?లోని మూడు అణు స్థావరాలపై బాంబులు వేసినట్లు ఆదివారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ప్రకటించారు.

ఇస్ఫహాన్ సిటీలోని అణుస్థావరాలు టార్గెట్‌గా శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. తమ దాడుల్లో న్యూక్లియర్ రీసెర్చ్ ఫెసిలిటీని ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో న్యూక్లియర్ రీసెర్చ్ ఫెసిలిటీ డ్యామేజీ అయిందని ఇరాన్ కూడా ధ్రువీకరించింది.

# ఫోన్ ట్యాప్ అయిన 650 మంది పేర్లను బహిర్గతం చేయాలి



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీకి నేర చరిత్ర ఉందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, పారిశ్రామికవేత్తలు, జడ్జీలు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సహా మొత్తం 650 మంది ఫోన్‌లు ట్యాప్ చేసిన చారిత్రక దౌర్భాగ్యానికి బీఆర్ఎస్ పార్టీ పాల్పడిందని పేర్కొన్నారు.

మా లాంటి నాయకుల ఫోన్‌లతో పాటు, రాష్ట్రంలోని పలువురు ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. ఇది దేశ చరిత్రలోనే అతి పెద్ద నేరమని, ఈ వ్యవహారంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్‌ల ప్రమేయంతోనే ఈ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తమ అనుమానం అని స్పష్టం చేశారు. ట్యాప్ అయిన వారందరూ స్వచ్ఛందంగా విచారణకు హాజరుకావాలని మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

"సిట్‌ను మేము కోరుతున్నాం. ట్యాప్ అయిన 650 మంది పేర్లను బహిర్గతం చేయాలి. ప్రభుత్వ విధానాలే ప్రశ్నార్థకంగా మారాయి," అని అన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన మరోసారి విమర్శలు చేశారు. "కాళేశ్వరం పేరుతో కోట్లు నదుల్లో కలిపారు. నాసిరకం పనులతో ప్రజాధనాన్ని వృథా చేశారు," అని ఆరోపించారు. బనకచర్ల విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ఇంకా ప్రభుత్వ నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. "మంత్రివర్గంలో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటాం," అని తెలిపారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నాడు : ఈటల రాజేందర్



సికింద్రాబాద్‌లో ఆదివారం జరిగిన వికసిత్ భారత్ సంకల్ప్ సభలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో ఆయన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో అమరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, ఇపుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమవుతోందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి కేసులపై దర్యాప్తును కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపించారు.

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధైర్యంగా నిలిచి, భారతదేశంలో కోవిడ్ వ్యాక్సిన్ల తయారీని ప్రోత్సహించి, దేశాన్ని రక్షించారని అన్నారు. వ్యాక్సిన్ ఉత్పత్తిలో భారత్‌ను అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని... ఈ యాత్రలో భాగంగా పీఎం-కిసాన్, ఉజ్వల యోజన వంటి పథకాలు పేదలకు, రైతులకు, మహిళలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ బలపడుతోందని తెలిపిన ఈటల రాజేందర్.. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల అవినీతి, అసమర్థ పాలనకు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## విద్య, వైద్యం వ్యవసాయమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం : మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక్క సెంటు భూమి కూడా వదలకుండా సేద్యం చేసేలా అధికారులు చొరవ చూపాలని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. వ్యవసాయానికి పెద్దపీట వేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# రప్పా రప్పా ఎందుకోసం

రెండు తెలుగు రాష్ట్రాలలో అల్లు అర్జున్ సినిమా పుష్ప డైలాగ్ "రప్పా రప్పా" హాట్ టాపిక్ అయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష నాయకులు ఈ డైలాగులు వాడుకొని... ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొన్నటి వరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇదే డైలాగ్.. వాడుకొని కూటమి ప్రభుత్వంపై రెచ్చిపోయారు. ఇక ఇప్పుడు గులాబీ పార్టీ నేతలు కూడా ఇదే డైలాగ్ వాడుకొని... కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారు.

హరీష్ రావు , గులాబీ పార్టీ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అభిమానులు కూడా రప్పా రప్పా అనే డైలాగులు ఫ్లెక్సీ ల పై ఏర్పాటుచేసి... 3.0 లోడింగ్ అంటూ ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ డైలాగ్ వార్ పై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారు... ఇదంతా దేనికోసం అని గులాబీ పార్టీ నేతలను నిలదీశారు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

శాంతి భద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని... ఏం చేయాలనుకుంటున్నారు..? సినిమా డైలాగులు వాడుకొని రెచ్చిపోతున్నారు...? అని ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వానికి శాంతి భద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందని.. గుర్తు చేశారు. సినిమా డైలాగులు చెప్పుకొని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే.. ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు.

# వర్షాకాలంలోనూ మావోయిస్టుల ఏరివేత కొనసాగుతుంది

## ఆపరేషన్ కగార్‌పై అమిత్ షా సంచలన ప్రకటన

ఆపరేషన్ కగార్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మరో కీలక ప్రకటన చేశారు. రానున్న వర్షాకాలంలోనూ మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటన కోసం నేడు ఛత్తీస్‌గఢ్ చేరుకున్న అమిత్ షా.. రాయపూర్ అటల్ నగర్లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2026 నాటికి మావోయిస్ట్ ముక్త్ భారత్ ను సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ప్రతి వర్షాకాలం పరిస్థితిని అనుకూలంగా తీసుకొని మావోయిస్టులు రెస్ట్ తీసుకునేవారని, ఈసారి మాత్రం వారిని నిద్రపోనివ్వమని అన్నారు.

వారితో ఎలాంటి చర్చలు చేపట్టబోమని స్పష్టం చేసిన అమిత్ షా.. వారే ఆయుధాలు వీడి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జనజీవన స్రవంతిలో చేరే వారికి మరింత సాయం చేస్తామని తెలియజేశారు. కాగా నక్సలిజం సమస్యపై త్వరలోనే ఛత్తీస్‌గఢ్, ఏపీ, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఒడిషా, మహారాష్ట్ర, జార?ండ్ ఉన్నతాధికారులతో అమిత షా కీలక సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్టు సమాచారం.

## నాన్ ట్యాక్స్ రెవెన్యూపై అధికారులు దృష్టిపెట్టాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

నాన్ ట్యాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ క్యాపిటల్ సబ్ కమిటీ ఛైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఆదివారం సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్ల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

"అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఓఆర్ఆర్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నాం. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా.. మరికొన్ని శాఖలకు తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్‌లో అన్ని శాఖలకు సమానంగా పంచాలి. శాఖల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటినీ ఒకే స్థాయిలోకి తీసుకురావాలి.

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాలి. రాష్ట్ర అవసరాలు, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులు ఖర్చు చేయాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాఖలు, విభాగాలపై దృష్టి సారించాలి. పబ్లిక్ ఇంట్రెస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజాప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పనిచేయాలి. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందుకు వెళ్తుంది. రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలి"అని అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు.

## పరిపాలన చేతకాక, హామీలు అమలు చేయలేక చేతులెత్తేశారు



ధనిక రాష్ట్రంగా మొదలైన తెలంగాణ.. లక్షల కోట్లు అప్పుల పాలైందని కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకుంటే.. ఒక కుటుంబం బారినపడి బలి అయ్యిందని మండిపడ్డారు. అవినీతి పాలనతో, దోపిడితో,, కుంభకోణాలతో, అహంకారంతో, కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని దెబ్బ తీశారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా బీఆర్ఎస్ పార్టీని ఏ రకంగా పని చేసిందో మనం చూశామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇక గడిచిన ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే ఆ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసిందన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువకులు, దళితులకు డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. అప్పులు ఇచ్చే వారు లేరని, తనను నమ్మే వాడు లేడని సీఎం రేవంత్‌రెడ్డి చేతులెత్తేశాడన్నారు. పరిపాలన చేతకాక, హామాలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేతులెత్తేసిందని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోత్కూర్ 22జూన్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోనీ ఇటీవల వివిధ అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి(సిఎంఆర్ఎఫ్ ) నిధుల కొరకు అప్లై చేయగా మంజూరైన ఒక లక్ష ముప్పై ఐదు వేల విలువైన మూడు చెక్కులను ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, మాజీ సర్పంచ్ తండా సత్తయ్య,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అన్నెపు పద్మ, మండల కాంగ్రెస్ నాయకులు సుదగాని యాదగిరి గౌడ్, AMC డైరెక్టర్ ఎం.డి . సమీర్,టౌన్ కాంగ్రెస్ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్,పురుగుల నర్సింహ, మాజీ యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మెంట నాగేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్,NSUI రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రశాంత్ రెడ్డి, గడ్డం లక్ష్మయ్య,అన్నెపు నర్సింహ,అంబటి లక్ష్మయ్య,ఎం.డి . కలిల్, బొమ్మగాని ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు 1) వేముల లక్ష్మి W/O నరసయ్య 46,000/ 2) మహమ్మద్ జాన్బి W/O ఇస్మాయిల్ 29,000/ వేలు 3) వట్టిపల్లి యాదగిరి S/O కొండయ్య 60,000/

# రిటైర్డు ఉద్యోగికి మాయమాటలు చెప్పి రూ. 74.36 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు..



హైదరాబాద్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):వృద్ధుడికి మాయమాటలు చెప్పి భారీగా డబ్బులు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు సైబరాబాద్ పోలీసులకు చిక్కారు. టోలిచౌకి ప్రాంతానికి చెందిన 65 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. వృద్ధుడి నుంచి రూ. 74.36 లక్షలు కాజేశారు. బాధితుడు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అతని నమ్మకాన్ని ఆసరాగా చేసుకున్నారు. నకిలీ ట్రేడింగ్ యాప్ లింకులు పంపి పెట్టుబడి పెట్టమని చెప్పి భారీగా మోసానికి పాల్పడ్డారు.

వృద్ధుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసును ఛేదించేందుకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలు సేకరించిన పోలీసులు నిందితులు మహారాష్ట్రలోని పూణేలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే బృందం అక్కడకు వెళ్లి రిషికేష్ జయవంత్ కాంబ్లే, మహమ్మద్ సుల్తాన్ షేక్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితులపై దేశవ్యాప్తంగా 38 సైబర్ మోసాలకు సంబంధించి కేసులు నమోదైనట్టు వెల్లడైంది. తెలంగాణలోనూ ఈ ముఠాపై ఇప్పటికే మూడు కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై మరిన్ని వివరాలు బయటకు రావాల్సి ఉంది.

# తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం



హైదరాబాద్,22 జూన్ (క్రాంతి న్యూస్ ):ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టింది. దీనిలో భాగంగా ఆదివారం తెలంగాణ భవన్‌ను ముట్టడించడానికి యత్నించారు కాంగ్రెస్ కార్యకర్తలు. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు.. తెలంగాణ భవన్‌లోకి దూసుకుపోవడానికి యత్నించారు.

దీన్ని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తల్ని చెదరగొట్టి పలువుర్ని అదుపులోకి తీసుకున్నారు. సీఎం బినామీలే అక్రమ మైనింగ్ చేస్తున్నారని, తెలంగాణ మంత్రులు ఇసుక దందాకు పాల్పడుతున్నారని శనివారం వరంగల్‌లో కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలను తెలంగాణ భవన్ వేదికగా బయటపెడతాననని కౌశిక్‌రెడ్డి విమర్శించారు.

# బిక్షమయ్యకు నివాళుర్పించిన

## -ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్



మోత్కూర్ 22జూన్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డు ఇందిరానగర్ కాలనీకి చెందిన కందుకూరి యాకులు శివ తండ్రి కందుకూరి బిక్షమయ్య అనారోగ్యం మృతి చెందడంతో వారి మృతి దేహనికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ వారితోపాటు గడ్డం నర్సింహా, జిట్ట సోమయ్య, కందుకూరి యాదగిరి, దాసరి నరేష్, కందుకూరి సురేందర్, చిప్పలపల్లి గోవర్ధన్, భూషిపాక సత్తయ్య, దాసరి చెంద్రయ్య, పందుల సురేష్, వంగాల ముత్తయ్య, కందుకూరి నర్సయ్య, జిట్ట బిక్షం తదితరులు ఉన్నారు.

# ఆర్మీ కాలేజీలో చొరబడ్డ ఆగంతకులు.. టెర్రరిజం కోణంపై స్పష్టత ఇచ్చిన డీసీపీ..!



హైదరాబాద్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):ఆర్మీకి చెందిన ఓ ఇంజనీరింగ్ కాలేజీలోకి అక్రమంగా చొరబడ్డ నలుగురు ఆగంతకులు.. తాము ఎయిర్ ఫోర్స్ అధికారులం అంటూ నకిలీ ఐడీ కార్డులు చూపించి బురిడీ కొట్టించే ప్రయత్నం చేశారు. చివరికి అసలు బండారం బయటపడడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ అంశంపై తాజాగా నార్త్ జోన్ డీసీపీ రేష్మి పరిమళ స్పందించారు. తిరుమలగిరీ ఆర్మీ కాలేజ్ లో అగంతకులు చొరపడ్డ కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. నార్త్ జోన్ లో మిలట్రీ ఆర్మీ ఏరియాల ఉన్నాయని.. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీడియా సంయమనం పాటించాలన్నారు.

"ఈ కేసులో ఎలాంటి టెర్రరిజం కోణం లేదు. ఆశిష్ కుమార్ అనే వ్యక్తి బీహార్ వాసి ఇతన్ని విచారిస్తున్నాం. ఇతను హైదరాబాదులో వర్క్ చేస్తున్నాడు. ఆశిష్ గతంలో క్యాంటీన్ నడిపేవాడు. ఆశిష్ తో పాటు ఆర్మీ కాలేజ్ లో వచ్చిన ముగ్గురిని మోసం చేసి ఆర్మీ కాలేజ్ క్యాంటీన్లో ఉద్యోగం పెట్టిస్తాను అనీ ఆశిష్ చిట్ చేశాడు. ముగ్గురు దగ్గర కమీషన్ తీసుకున్నాడు. ఆర్మీ కాలేజ్ లో ఫొటోస్ తీస్తుండగా ఆర్మీ వాళ్ళు పట్టుకున్నారు. గతంలో ఇలాగే బీహార్ లో మిలటరీ ఏరియాలో చొరబడ కేసు నమోదు అయింది. అన్ని కోణాల్లో విచారిస్తున్నాం. ఇలాంటి కేసులు దర్యాప్తు చేస్తున్నప్పుడు మీడియా పోలీసులకు సహకరించాలి." అని నార్త్ జోన్ డీసీపీ రేష్మి వెల్లడించారు.

# బీఆర్ఎస్ ప్రోగ్రాంలో "రప్పా రప్పా" ప్లకార్డులు.. మల్లు రవి రియాక్షన్..




హైదరాబాద్,22 జూన్ (క్రాంతి న్యూస్ ):వరంగల్ జిల్లాకు సంబంధించిన అంశం తన దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి అన్నారు. ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ను అడిగి సమస్య తెలుసుకుంటానని స్పష్టం చేశారు. సమస్యను తెలుసుకొని పార్టీ లైన్ ప్రకారం ముందుకు వెళ్తామని వెల్లడించారు. వరంగల్, గజ్వేల్ రెండు ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు.

అనంతరం.. బీఆర్ఎస్ కార్యక్రమంలో రప్పా.. రప్పా డైలాగ్ ప్లకార్డులపై మల్లు రవి స్పందించారు. "రప్పా రప్పా సినిమా డైలాగ్స్ చెప్తే రాజకీయలు నడుస్తాయి అనుకుంటే పెద్ద పొరపాటే.. బీఆర్ఎస్ వాళ్ళు ప్రజలకి రప్పా రప్పా మాటలు చెప్పి అధికారం లోకి వచ్చారు. వాళ్ళు ఇష్టం ఇచ్చినట్లు పరిపాలన చేశారు. ఇప్పుడు పగటి కలలు కంటున్నారు. లోకల్ బాడీ ఎలక్షన్ లో మీరు మీ పార్టీ ఏంటో తెలుస్తుంది." అని మల్లు రవి వ్యాఖ్యానించారు.

కాగా.. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం రైతు మహా ధర్నా జరిగింది. 2028 లో రప్పా.. రప్పా 3.0 లోడింగ్ అంటూ ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శించారు. పటాన్ చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలని జిన్నారంలో నిర్వహిస్తున్న రైతు ధర్నాలో రప్పా రప్పా ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# ఇక అన్ని అత్యవసర సేవలకు 112 !!




హైదరాబాద్,22 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బిగ్ అలెర్ట్. తెలంగాణలో అమల్లోకి 112 ఎమర్జెన్సీ నెంబర్ వచ్చింది. ఇక మీదట అన్ని అత్యవసర సేవలకు 112 అందుబాటులోకి వచ్చింది. పోలీస్, ఫైర్, రోడ్డు ప్రమాదాలు, మెడికల్, ఉమెన్, చిల్డ్రన్ అత్యవసర సేవలకు 112 నెంబర్ అందుబాటులోకి వచ్చింది. 112 డయల్ చేయగానే GPS ద్వారా ట్రాక్ చేసి నేరుగా సేవలు అందించనున్నారు. ప్యానిక్ బటన్ గట్టిగా నొక్కితే ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి 112కి కాల్ వెళుతుంది

# ఓజాస్ తేజో ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు



హైదరాబాద్,22 జూన్ (క్రాంతి న్యూస్ ): : 'ఓజాస్ తేజో యోగా' ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ డిడి కాలనీ లైబ్రరీ హాల్‌లో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యోగా దినోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ వివిధ యెగాసనాలను ప్రదర్శించారు. డీడీ కాలనీ లైబ్రరీ హాల్ మొత్తం యోగా సాధకులతో నిండిపోయింది.

ఈ సందర్భంగా 'ఓజాస్ తేజో యోగా' ఇనిస్టిట్యూట్ నిర్వహకురాలు, యోగా గురువు వర్ష దేశ్‌పాండే మాట్లాడుతూ.. అందరికీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యోగా విశిష్టతను, తమ దైనందిన జీవితంలో దాని ప్రాముఖ్యతను వివరించారు. యోగా శారీరక, మానసిక, ఆరోగ్యంపై చూపే సానుకూల ప్రభావాన్ని నొక్కి చెప్పారు. మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయడానికి రోజులో కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ప్రస్తుత నగరజీవనంలో మహిళలందరికీ రోజువారీ యోగా సాధన ఆవశ్యకతను వివరించారు. అనంతరం పలు యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తి నింపారు.

అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ.. రోజువారీ యోగా చేయడంలో వారి అనుభవాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యోగా విద్యార్థులతో పాటు పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓజాస్ తేజో యోగా ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకులు వర్ష దేశ్‌పాండేకు శాలువా కప్పి సత్కరించారు.

# పట్టభద్రులు జీవితంలోనూ రాణించాలి: ఎన్వీ రమణ



కృష్ణాజిల్లా,22 జూన్ (క్రాంతి న్యూస్ ): కళాశాలలో జరిగే పరీక్షల్లో ఉత్తీర్ణులైన పట్టభద్రులు జీవితంలో ఎదురయ్యే పరీక్షల్లో కూడా ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ సూచించారు. ఆదివారం గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 24వ గ్రాడ్యుయేషన్ డేలో ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు ఆయనకు గౌరవంగా స్వాగతం పలికారు. విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలను ఎన్వీ రమణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

అనేక సమస్యల మధ్య జీవితంలోకి ప్రవేశిస్తున్న పట్టభద్రుడు ఈ వ్యత్యాసాలను గుర్తించాలని ఎన్వీ రమణ అన్నారు. చదువుకోవడం ద్వారా మాత్రమే జ్ఞానం రాదని.. సామాజిక స్పృహ ఉంటేనే పరిపూర్ణులు అవుతారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్న పుట్టిన ప్రాంతాన్ని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువకూడదని సూచించారు. భారత్‌లో రెండు దేశాలు ఉన్నాయని.. ఒకటి సుసంపన్నమైన పట్టణాలు.. రెండోది సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా గ్రామాలని వెల్లడించారు. ఈ రెండింటి మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉందని చెప్పారు. నేడు ప్రపంచం యుద్ధంతో వణికి పోతుందని...ప్రతి ఒక్కరూ శాంతిని మాత్రమే కోరుకోవాలని ఎన్వీ రమణ పేర్కొన్నారు.

# నెహ్రూ రాజకీయ జన్మనిస్తే.. వైఎస్ జగన్ పునర్జన్మ ఇచ్చారు!



ఏపీ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):ఎన్టీఆర్, వైఎస్ఆర్‌ను దేవినేని నెహ్రూ ఎంతో ప్రేమించారని దేవినేని అవినాష్ చెప్పారు. నాన్నకు రాజకీయ జన్మ ఎన్టీఆర్ ఇస్తే.. పునర్జన్మ వైఎస్ఆర్ ఇచ్చారన్నారు. తనకు నెహ్రూ రాజకీయ జన్మనిస్తే.. వైఎస్ జగన్ పునర్జన్మ ఇచ్చారని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో వైసీపీ హయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం అని, రిటైనింగ్ వాల్ నిర్మించి ప్రజల కల నెరవేర్చడం జరిగిందని అవినాష్ చెప్పుకొచ్చారు. మాజీమంత్రి దేవినేని నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూఘాట్ మరియు ఎగ్జిక్యూటివ్ క్లబ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు, నెహ్రూ గారి తనయుడు దేవినేని అవినాష్ నివాళులు అర్పించారు.

'నెహ్రూ గారి 71వ జయంతి సందర్భంగా నగర వ్యాప్తంగా ఆయన అభిమానులు సేవా కార్యక్రమాలు చేయటం జరిగింది. నాకు అన్ని విధాలుగా అండగా నిలిచే మెరుగు నాగార్జున, కైలా అనిల్ కుమార్ ఈ జయంతి కార్యక్రమాలలో పాల్గొనటం ఆనందంగా ఉంది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నెహ్రూ ప్రజలకు సేవలు అందించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్‌ను నెహ్రూ ఎంతో ప్రేమించారు. నెహ్రూకి రాజకీయ జన్మ ఎన్టీఆర్ ఇస్తే.. పునర్జన్మ వైఎస్ఆర్ ఇచ్చారు. నాకు నెహ్రూ రాజకీయ జన్మనిస్తే.. వైఎస్ జగన్ పునర్జన్మ ఇచ్చారు. నగరంలో వైసీపీ హయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. రిటైనింగ్ వాల్ నిర్మించి ప్రజల కల నెరవేర్చడం జరిగింది. ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ పథకాలు అమలు చేశాం. జగన్ తిరిగి అధికారంలోకి వచ్చే లాగ కృషి చేస్తాం. నెహ్రూ ఆశయ సాధనకు కష్టపడి పనిచేస్తాం' అని దేవినేని అవినాష్ చెప్పారు.

'నెహ్రూ లాంటి నాయకుడు ఉమ్మడి కృష్ణా జిల్లాలో మరొకడు లేడు. దాదాపు ముప్పై సంవత్సరాల పాటు శాసన సభ్యులుగా ఉన్నారు. నెహ్రూ దగ్గరకు వెళ్తే ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని ప్రజలు నమ్ముతారు. అవినాష్‌ని వైఎస్ జగన్ ఎంతో ప్రేమిస్తారు. నెహ్రూ బాటలోనే అవినాష్ కూడా ప్రజల కోసం కష్టపడి పని చేస్తాడు. అవినాష్‌కి మంచి భవిష్యత్తు ఉంటుంది' అని కైలా అనిల్ కుమార్ చెప్పారు. మాజీమంత్రి మెరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు కడియాల బుచ్చిబాబు, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మరియు కార్పొరేటర్లు, వైసీపీ శ్రేణులు దేవినేని నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

# ఈ రికార్డ్ ప్రతి ఒక్కరిది - నారా లోకేష్



అమరావతి ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖ లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో 3 లక్షల 105 మంది పాల్గొని సరికొత్త రికార్డ్ సృష్టించారంటూ గిన్నీస్ వరల్డ్ రికార్డ్ ప్రశంసలు కురిపించింది. గిన్నీస్ వరల్డ్ రికార్డ్ పోస్ట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లలో విశాఖ యోగాకు స్థానం దక్కడం ప్రతి ఒక్క ఆంధ్రుడుకు గర్వ కారణమని అన్నారు. ఈ రికార్డ్ ఏపీలో ఉన్న ప్రతి ఒక్కరికీ దక్కుతుందని అన్నారు. 'మీరందరు చూపించిన అంకితభావం అందరిలో స్ఫూర్తిని నింపింది. ఒక మంచి పని కోసం అందరం కలిసి పనిచేస్తే ఇటువంటి ఫలితాలు సాధించవచ్చని నిరూపించాం.. అందరికీ అభినందనలు' అంటూ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

మంత్రి నారా లోకేష్ స్పందన..

ప్రపంచ రికార్డులను ఆంధ్రప్రదేశ్ బ్రేక్ చేసి సరికొత్త చరిత్ర సృష్టించిందని, బ్రాండ్ విశాఖ వేదికగా ఈ ఘనతను సాధించామని మంత్రి లోకేష్ అన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన తెలుగుదేశం నాయకులు, శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వేడుకను విజయవంతంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, ఈ అద్భుతమైన ఘనతను సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలంటూ మంత్రి లోకేష్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

విశాఖ యోగాకు గిన్నిస్ బుక్‌లో స్థానం..

విశాఖ యోగాకు గిన్నిస్ బుక్‌లో స్థానం దక్కడం గర్వకారణమని.. 3,00,105 మందితో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖలో యోగా నిర్వహించి రికార్డ్ నమోదు చేశామన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఈ యోగాను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో పేర్కొన్న ఆ సంస్థ ట్వీట్‌ను మంత్రి నారా లోకేష్ రీట్వీట్ చేశారు. వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకోవడానికి కారకులైన వారందరికీ మంత్రి లోకేష్ మరొక్కసారి కృతజ్ఞతలు తెలిపారు.

# బసవతారకంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు.. పైలాన్‌ను ఆవిష్కరించిన బాలకృష్ణ



క్రాంతి న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తన భార్య శ్రీమతి నందమూరి బసవతారకం స్మారకార్థం స్థాపించిన నందమూరి బసవతారక రామారావు మెమోరియల్ క్యాన్సర్ ఫౌండేషన్ , ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా స్థాపించాయి. ఎన్టీఆర్ తన భార్య క్యాన్సర్‌తో మరణించిన తర్వాత, సామాన్యులకు సరసమైన ధరలో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ బసవతారకం ఆస్పత్రిని నెలకొల్పారు. ఇది హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో రోడ్ నెం. 10లో ఉండి.. ఒక ప్రముఖ క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా పేరుగాచింది. ఈ ఆస్పత్రి 2000 జూన్ 22న అప్పటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రస్తుతం ఆ ఆస్పత్రి భాద్యతలను టీడీపీ ఎమ్మెల్యే, నందమూరి వారసుడు ఆయన బాలకృష్ణ చైర్మన్ గా ఉండి.. అన్ని వ్యవహారాలు చూసుకుంటున్నారు.

ఈ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి స్థాపించి సరిగ్గా 25 సంవత్సరాలు పూర్తి చేసుకొవడంతో ఈ రోజు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుతున్నారు. ఇందులో భాగంగా ఆసుపత్రి చైర్మన్ బాలకృష్ణ ఆక్కడకు చేరుకొని తన తల్లిదండ్రుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం సిల్వర్ జూబ్లీ వేడికల సందర్భంగా ప్రత్యేక పైలాన్ ను బాలకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా అమ్మ బసవతారకం కోరిక మేరకు ఈ క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభమైంది. నాటి నుంచి నేటి వరకు ఎంతో మంది దాతలు మంచి సంకల్పంతో ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించారు. వేలాదిమంది సమాన్యులకు మెరుగైన సేవలు అందిస్తున్నాము. ప్రజలకు సేవ చేయడంలో మాకు సహకరిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు అని బాలకృష్ణ చెప్పుకొచ్చాడు.

# కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు..

## సింగయ్య మృతి వీడియో పై అంబటి రియాక్షన్




ఏపీ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ): ఏపీ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేతర అంబటి రాంబాబు టీడీపీ, మీడియా, సోషల్ మీడియాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జగన్ సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల లో కాన్వాయ్ లోని వాహనం ఢీకొని సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆయన మృతికి జగన్ ప్రయాణిస్తున్న వాహనమే కారణం అని అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ప్రజల ప్రాణాలను బలి తీసుకునేందుకు జగన్ రాక్షసుడిలా తిరుగుతున్నాడని నెటిజన్లు మండిపడుతూ పోస్టులు పెడుతున్నారు. కాగా ఈ వ్యవహారంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందిస్తూ.. మంత్రి నారా లోకేష్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

లోకేష్ తండ్రి చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారనే వైసీపీ నేతలను లోపల పెడుతున్నారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. అలాగే సింగయ్య మృతిపై ఎల్లో మీడియా కావాలనే తప్పుడు ప్రచారం చేస్తుందని, ప్రమాదంపై ఎస్పీ స్పందించి.. జగన్ కాన్వాయ్ ముందు ఉన్న వాహనం ఢీకొనడం వల్లే మరణించినట్లు నిర్ధారించారని, ఇప్పుడు జగన్ కారు ఢీకొని సింగయ్య మృతి చెందినట్లు పుకార్లు పుట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎల్లో మీడియాతో కలిసి జగన్‌ను ఇంటి నుంచి బయటకు రాకుండా చేయాలనే కుట్రలు చేస్తుందని, వైసీపీ అధినేత జగన్ ను ఎవరు అడ్డుకోలేరని, ఎల్లో మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొడతామని ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు వార్నింగ్ ఇచ్చాడు.

# శ్రీశైలం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు..




నంద్యాల,22 జూన్ (క్రాంతి న్యూస్ ): శ్రీశైలం దేవస్థానంలో ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు పడింది. శ్రీశైలం దేవస్థానం క్యాషియర్ బీ. శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ మంజనాథ్‌ని సస్పెండ్ చేస్తూ ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 27వ తేదీన చంద్రావతి కల్యాణ మండపంలో జరిగిన హుండీ లెక్కింపులో ఉద్యోగులు అలసత్వం ప్రదర్శించడంతో ఈ చర్యలు చేపట్టారు. హుండీ కౌంటింగ్ సమయంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని విచారణలో తేలడంతో ఇద్దరు ఉద్యోగులని సస్పెండ్ చేశామని ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. హుండీ కౌంటింగ్ చేసేందుకు తెచ్చిన చిల్లర నాణాలు గల సంచులను లెక్కించకుండా అక్కడే వదిలేసి సిబ్బంది వెళ్లిపోయారని ఆలయ ఈఓ శ్రీనివాసరావు అన్నారు.

సెక్యూరిటీ సిబ్బంది హుండీల్లోని నాణాలు గల బ్యాగులను క్యాషియర్‌కు అప్పగించారని ఈఓ శ్రీనివాసరావు చెప్పారు. అయితే చిల్లరను క్యాషియర్ కౌంటర్ రూములో భద్రపరచడంపై భక్తుల నుంచి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. క్యాషియర్ కౌంటర్ రూమ్‌లో హుండీల్లోని కాయిన్లను ఉంచడంపై పలువురు భక్తులు ఫిర్యాదులు చేయడంతో ఈ బాగోతం బయటపడింది. ఇటీవల సాధారణ బదిలీల్లో జూనియర్ అసిస్టెంట్ మంజూనాథ్‌ని కాణిపాకం ఆలయానికి దేవాదాయ శాఖ అధికారులు బదిలీ చేశారు. కాణిపాకం ఆలయ ఈఓకు మంజునాథ్ సస్పెండ్ కాపీలు పంపించి సస్పెన్షన్ అమలు చేయాలని శ్రీశైలం ఈఓ శ్రీనివాసరావు కోరారు.

# జగన్ పబ్లిసిటీ స్టంట్‌తో గాల్లో ప్రజల ప్రాణాలు

## : మంత్రి గొట్టిపాటి



అమరావతి,22 జూన్ (క్రాంతి న్యూస్ ):పబ్లిసిటీ స్టంట్ కోసం ప్రజల ప్రాణాలను జగన్ గాల్లో కలుపుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. జగన్ కారు కిందపడి వృద్ధుడు సింగయ్య మరణించడంపై ఆయన స్పందించారు. ఆదరణ ఉందని చూపించుకోవడం కోసం ప్రజల ప్రాణాలను తీస్తున్నారని మండిపడ్డారు. జగన్ మాదిరి ఎవరూ ప్రచారం కోరుకోరు అని దుయ్యబట్టారు.

"బలం ఉందని చూపించుకోవడం కోసం ప్రజల ప్రాణాలు కూడా లెక్కచేయరా? బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని చనిపోయిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లారు. అక్కడికి వెళ్లి మరో ఇద్దరి ప్రాణాలను జగన్ తీశారు. కారు ఢీకొనగానే సింగయ్యను ఆసుపత్రికి తరలించి ఉంటే బతికేవారు. జగన్ కారు కింద సొంత పార్టీ కార్యకర్త పడితే.. పక్కకు ఈడ్చేసి వెళ్లిపోయారు. ప్రమాదంలో వృద్ధుడు చనిపోయినా ఆయన కనీసం పశ్చాత్తాప పడలేదు" అని గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు

# ఈటల వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి సంజయ్ స్పందన



కరీంనగర్,22 జూన్ (క్రాంతి న్యూస్ ):బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఆ క్రమంలో ఈటల రాజేందర్‌కు బండి సంజయ్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. ఆదివారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ స్టాండ్ ఒక్కటేనన్నారు.

పార్టీ అధ్యక్షుడు అయితేనో కేంద్ర మంత్రిగా ఉంటేనో మా స్టాండ్ మారదని ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీలో ఉంటే.. బీజేపీ స్టాండే మాట్లాడాలి కానీ వ్యక్తిగతం అంటూ ఏమీ ఉండదని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏటీఎం అయిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈటల రాజేందర్ అభిప్రాయానికి మేము పూర్తి భిన్నమని బండి సంజయ్ పేర్కొన్నారు. మేము ఊసరవెల్లి కాదన్నారు.

కేబినెట్‌లో కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారంటే.. ఎవరూ నమ్మరన్నారు. కేసీఆర్ కేబినెట్ మీటింగ్ అంతా ఉత్తదేనని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరపాలని కేంద్రాన్ని కోరాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

**ఇంతకీ కాళేశ్వరంపై బీజేపీ ఎంపీ ఈటల ఏమన్నారంటే..?**

ఇటీవల ఈటల రాజేందర్ ఒక మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ సంబంధించిన అంశాలపై సానుకూలంగా మాట్లాడారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంపై బీజేపీ నేతలు.. ఆ పార్టీ రాష్ట్ర అధినేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో కిషన్ రెడ్డి స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎదుట ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారని.. ఈ సందర్భంగా ఆయన బీజేపీ ఎంపిగా హాజరు కాలేదని వారికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా పని చేసిన ఈటల.. అలాగే ఈ విషయంపై కమిషన్‌కు వివరణ ఇచ్చారని పార్టీ శ్రేణులకు కిషన్ రెడ్డి వివరించినట్లు సమాచారం.

మరోవైపు 2013 తెలంగాణ అంసెబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మూడు పిల్లర్లు కుంగాయి. ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపిస్తామని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది.

అనంతరం రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరోవైపు ఈ కమిషన్ విచారణ ఇప్పటికే దాదాపుగా పూర్తయింది. అయితే తమ విచారణకు హాజరు కావాలంటూ అప్పటి సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావులకు వేర్వేరుగా నోటీసులు జారీ చేసింది. ఈ కమిషన్ ముందు వీరంతా హాజరై తమ తమ వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇక ఈ కమిషన్ విచారణ అనంతరం ఓ మీడియా సంస్థకు బీజేపీ ఎంపీ ఈటల ఇంటర్వ్యూ ఇస్తూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడంతో బీజేపీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. అదీకాక బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్సెస్ ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి వర్సెస్ రాజా సింగ్ అన్నట్లుగా గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయనే ఓ చర్చ సైతం ఆ పార్టీలో కొనసాగుతున్నట్లు ఓ ప్రచారం సాగుతోంది.

# ఇరాన్‌కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా : నెతన్యాహు




ఇంటర్నెట్ డెస్క్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):ఇరాన్‌పై యుద్ధం మొదలుపెట్టిన సమయంలోనే తాను ఆ దేశానికి ఓ మాట ఇచ్చానని, ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకున్నానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అణ్వాయుధ దేశంగా ఇరాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మారనివ్వబోమని చెబుతూనే ఉన్నామని గుర్తు చేశారు. అణ్వాయుధ కేంద్రాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా తాము దాడులు మొదలు పెట్టామని, లక్ష్యం నెరవేరేదాకా ఎట్టి పరిస్థితుల్లోనూ దాడులు ఆపబోమని చెప్పామని తెలిపారు.

తాము మొదలుపెట్టాం.. అమెరికా పూర్తి చేసింది..

తాము మొదలు పెట్టిన పనిని తాజాగా అమెరికా పూర్తిచేసిందని నెతన్యాహు వివరించారు. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు ఇజ్రాయెల్ ప్రజల తరఫున తాను ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఇరాన్ అణు స్థావరాలపై దాడులు జరిపిన విషయం ట్రంప్ తనకు ఫోన్ చేసి చెప్పారని నెతన్యాహు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ కు ధన్యవాదాలు తెలియజేశామని వివరించారు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం చరిత్రను మార్చేస్తుందని చెబుతూ నెతన్యాహు ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

# నాలుగు రోజులు ఈ జిల్లాల్లో వానలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



హైదరాబాద్,22 జూన్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

సోమవారం మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, వరంగల్, కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మంలో పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా తల్లాడలో 7.3 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

# వీడిన కర్నూలు మర్డర్ మిస్టర్... వెలుగులోకి షాకింగ్ నిజాలు



కర్నూలు,22 జూన్ (క్రాంతి న్యూస్ ):కర్నూలులో గద్వాలకు చెందిన సర్వేయర్ గంట తేజేశ్వర్ 32ను దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. పెళ్లై నెల రోజులు గడవకముందే తేజేశ్వర్ హత్య కలకలం రేపుతోంది. అయితే కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. తేజేశ్వర్ ను బ్యాంకు మేనేజర్ తిరుమల రావు హత్య చేసినట్టు తెలుస్తోంది. తిరుమల రావు మేనేజేర్ గా పనిచేస్తున్న బ్యాంకులో ఓ మహిళతో అతడికి అక్రమ సంబంధం ఏర్పడింది. కాగా ఆమె కూతురునే తేజేశ్వర్ ప్రేమ పెళ్లి చేసుకున్నాడు.

కానీ ఈ వివాహం తిరుమల రావుకు, యువతి తల్లికి ఇష్టం లేకుండా జరిగింది. ఈ నేపథ్యంలో తిరుమల రావు తేజేశ్వర్‌ను హత్య చేయాలని పథకం రచించాడు. తేజేశ్వర్ సర్వేయర్ కావడంతో ఈ నెల 17న వ్యవసాయ భూమి సర్వే పేరుతో కొంతమంది అతడిని కారులో బయటకు తీసుకువెళ్లారు. తేజేశ్వర్ ఇంటికి రాకపోవడంతో అతడి సోదరుడు గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దీంతో గద్వాల ఎస్పీ ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కర్నూలులోని పాణ్యం సమీపంలోని పిన్నాపురం చెరువు దగ్గరలో తేజేశ్వర్ మృతదేహాన్ని సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా గుర్తించారు. కేసులో బ్యాంకు మేనేజర్ తిరుమల రావు, మృతుడు ప్రేమ వివాహం చేసుకున్న యువతి తల్లితో పాటు మరికొందరి హస్తం కూడా ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పెళ్లికి ముందే యువతికి ఎఫైర్స్ ఉన్నాయని ఆమె హస్తం కూడా ఉందని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

# హైదరాబాద్‌లో రెండు చోట్ల అగ్నిప్రమాదాలు..



హైదరాబాద్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):: నగరానికి అగ్నిప్రమాదాలు వరుసగా వెంటాడుతూనే ఉన్నాయి. వరుస అగ్నిప్రమాదాలు జరుగుతుండటంతో నగర వాసులు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా భాగ్యనగరంలో రెండు వేర్వేరుచోట్ల అగ్ని ప్రమాదాలు జరిగాయి. సమాచారం అందుకున్న పోలీసులు , అగ్నిమాపక సిబ్బంది ఆయా సంఘటనల ప్రదేశాలకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆసిఫ్‌నగర్ లో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక జీరా ప్రాంతంలోని క్రాప్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఐదు ఫైర్ ఇంజన్‌లతో మంటలను ఆర్పేసారు. ప్రమాద సమయంలో మూడంస్తుల భవనంలో 15 మంది ఉన్నట్లు ఫైర్ సిబ్బంది గుర్తించారు. భవనం లోపల ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, కొంతమేర ఆస్తినష్టం జరిగిందని పోలీసులు తెలిపారు.

హైదరాబాద్, జీడిమెట్లలోని శ్రీనివాస్ నగర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ఓ ఇంట్లో వంట గదిలో వంట చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ వద్ద మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబసభ్యులు సిలిండర్‌ను బయటకు తీసుకువచ్చి పడేశారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కాకుండా కట్టడి చేశారు. దీంతో సమీపంలో నివసించే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

కాగా శుక్రవారం రాత్రి కొండాపూర్‌లోని కదిరిస్ అపురూప అపార్ట్‌మెంట్‌లోని చివరి అంతస్తులో మంటలు చెలరేగాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. అపార్ట్‌మెంట్ వాసులతో పాటు పోలీసులు, ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందిచండంతో పెను ప్రమాదం తప్పింది.

# సీట్లు వందల్లో దరఖాస్తులు వేలలో




బాసర,22 జూన్ (క్రాంతి న్యూస్ ): ఆర్జీయూకేటీ యూనివర్సిటీ బాసర మహబూబ్ నగర్ కేంద్రాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరు సంవత్సరల ఇంటిగ్రేటెడ్ బి టెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ముగిసిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు. బాసర 1500,మహబూబ్ నగర్ 180 సీట్లకు 20258 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ, దరఖాస్తుల పరిశీలన అనంతరం జూలై 4వ ఎంపిక జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు. జూలై 7వ తేదీ నుండి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని వీసీ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

# జూరాల ప్రాజెక్ట్‌కు కొనసాగుతున్న వరద



జోగులాంబ గద్వాల్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):జోగులాంబ గద్వాల్ జిల్లాలో గల ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అధికారులు మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లోకి 50,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, 52,346 క్యూసెక్కుల ఔట్‌ఫ్లోను విడుదల చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 318.130 మీటర్ల వద్ద ఉంది. మహారాష్ట్ర, కర్ణాటకలలో భారీ వర్షాల కారణంగా ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి నీరు విడుదల కావడంతో జూరాలకు వరద ప్రవాహం పెరిగింది. ఈ నీరు దిగువన ఉన్న శ్రీశైలం డ్యామ్‌కు చేరుతోంది. అధికారులు వరద పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ, కృష్ణా నది ఒడ్డున ఉన్న గ్రామాలకు హెచ్చరికలు జారీ చేశారు.

# మీ ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నాయా..?

హెల్త్ న్యూస్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ): వర్షాకాలం వచ్చేసింది. సీజనల్ వ్యాధులు ఇప్పటికే చాలా మందికి వస్తున్నాయి. ఈ సీజన్ లో దోమలు కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇలాంటి వాతావరణం ఉంటే దోమలు వృద్ధి చెందడం చాలా సులభతరం అవుతుంది. దీంతో దోమలు పుట్టలు పుట్టలుగా తయారై మన ఇండ్లలోకి వచ్చి మనపై దాడి చేస్తాయి. రాత్రి, పగలు తేడా లేకుండా మన రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుంటాయి. దీంతో మనకు అనేక విష జ్వరాలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. అయితే కొన్ని రకాల సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే దోమల బెడద ఉండదు. దోమలను తరిమి కొట్టవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. దోమలను తరమాలంటే ముందుగా దోమలు లేకుండా చూడాలి. ఇంటి చుట్టు పక్కల లేదా ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చేయాలి. దోమలకు ఇవే ఆవాసాలు కనుక నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చేయాలి.

**ఆయిల్స్..**

చెత్తను కూడా శుభ్రం చేయాలి. ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులకు చెత్తను అందించాలి. ఇక దోమలను తరిమేందుకు యూకలిప్టస్ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుంది. ఒక స్ప్రే బాటిల్‌లో కొన్ని నీళ్లను తీసుకుని



అందులో కొన్ని చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేయాలి. తరువాత బాగా కలపాలి. దీన్ని దోమలు ఉన్న చోట స్ప్రే చేయాలి. దీంతో దోమలు పారిపోతాయి. సిట్రొనెల్లా ఆయిల్ కూడా ఇలాగే అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని కూడా నీటిలో కలిపి ఉపయోగించాలి. దోమలను తరిమి కొట్టడంలో వేప నూనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల ఎసెన్షియల్ ఆయిల్స్ లభిస్తాయి. ఇవన్నీ కూడా దోమలను తరిమికొట్టగలవు. లావెండర్ ఆయిల్, పెప్పర్ మింట్ ఆయిల్, టీ ట్రీ ఆయిల్, క్లోవ్ ఆయిల్, సినామన్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్.. ఇలా పలు రకాల ఆయిల్స్ లభిస్తాయి. వీటిలో ఏ ఆయిల్‌ను వాడినా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**మొక్కలు..**

దోమలను తరిమికొట్టాలంటే మీ ఇంట్లో కొన్ని రకాల ఇండోర్ మొక్కలను పెంచుకోవాలి. సిట్రొనెల్లా గ్రాస్ అని పిలవబడే ఓ రకమైన గడ్డిని ఇంట్లో పెంచాలి. ఇది మస్కిటో రీపెల్లెంట్ గుణాలను కలిగి ఉంటుంది. దీని వాసన దోమలకు నచ్చదు. దోమలను తరిమి కొడుతుంది. ఈ మొక్క నిమ్మ వాసన వస్తుంది. అందుకనే దోమలు పారిపోతాయి. లావెండర్ అనే మొక్కను ఇంట్లో పెంచుతున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మొక్క నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. దోమలు దూరంగా పారిపోతాయి. తులసి మొక్క ఉన్న ఇంట్లోకి దోమలు రావని చెబుతారు. కనుక తులసి మొక్కను కూడా పెంచుకోవాలి. బంతి పూల మొక్కలను ఇంట్లో లేదా ఇంటి ఆవరణలో పెంచితే దోమల బెడద నుంచి రక్షణ లభిస్తుంది. బంతిపూలు వెదజల్లే వాసన దోమలకు నచ్చదు. దోమలు దూరంగా పారిపోతాయి.

**ఈ చిట్కాలు కూడా..**

పుదీనా మొక్కలను ఇంట్లో పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల నుంచి వచ్చే వాసన దోమలకు నచ్చదు. అవి దూరంగా పారిపోతాయి. లెమన్ బామ్ అనే మొక్కను పెంచుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. దీని నుంచి వచ్చే ఘాటైన నిమ్మ వాసన దోమలకు నచ్చదు. ఇది దోమలను పారిపోయేలా చేస్తుంది. అలాగే రోజ్‌మేరీ మొక్కలను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇవి కూడా దోమల నుంచి రక్షణను అందిస్తాయి. కాట్నిప్, యూకలిప్టస్, వెల్లుల్లి మొక్కలను పెంచుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ దోమలు రాకుండా చేస్తాయి. అలాగే ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో కొన్ని కర్పూరం బిళ్లలను వేసి గదిలో పెట్టాలి. దాని నుంచి వచ్చే వాసనకు కూడా దోమలు పారిపోతాయి. అలాగే ఒక నిమ్మకాయను అడ్డంగా కోసి అందులో లవంగాలను గుచ్చి గదిలో కిటికీలు లేదా దోమలు ఉండే ప్రాంతంలో పెట్టాలి. ఈ వాసనకు కూడా దోమలు పారిపోతాయి. ఇలా దోమలను తరిమి కొట్టవచ్చు.

# తేనెలో ఉల్లిపాయలను నానబెట్టి తినండి..

హెల్త్ న్యూస్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ): కూరలు చేసేందుకు మనం రోజూ ఉల్లిపాయలను ఉపయోగిస్తామన్న సంగతి తెలిసిందే. ఉల్లిపాయలు లేకుండా మనం అసలు ఏ కూరలను పూర్తి చేయలేము. ప్రతి కూర లేదా వంటకంలోనూ ఉల్లి కచ్చితంగా ఉంటుంది. ఉల్లిపాయల్లోనూ అనేక రకాలు ఉంటాయి. అయితే సైజులో కాస్త చిన్నగా ఉన్న ఉల్లిపాయలను తీసుకోవాలి. వీటిని ఒక సీసాలో వేసి ఇవి మునిగేంత వరకు తేనె పోయాలి. ఇలా ఉల్లిపాయలను తేనెలో ఒక రోజంతా నానబెట్టాలి. తరువాత వాటిని ఫ్రిజ్‌లో నిల్వ చేసి రోజుకు ఒకటి చొప్పున ఉదయం పరగడుపునే తింటుండాలి. ఒకసారి ఇలా మిశ్రమాన్ని తయారు చేసి పెట్టుకుని వారం రోజుల వరకు తినవచ్చు. కానీ ఫ్రిజ్‌లో నిల్వ చేసి తినాలి. లేదంటే ఉల్లిపాయలు పాడవుతాయి. అయితే ఇలా తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలను తినడాన్ని కొన్ని వర్గాలకు చెందిన సంప్రదాయ వైద్య విధానంలో పాటిస్తారు. ఈ క్రమంలోనే ఇలా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం చెబుతున్నారు.

**డయాబెటిస్ అదుపులో..**

తేనెలో నానబెట్టిన ఉల్లిపాయల్లో సల్ఫర్ సమ్మేళనాల శాతం పెరుగుతుంది. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఈ ఉల్లిపాయల్లో క్వర్సెటిన్ అనబడే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేయడంతోపాటు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. ఈ మిశ్రమంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే క్రోమియం షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. శరీరం ఇన్సులిన్‌ను ఉపయోగించుకునేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాల వల్ల రోగాలు తగ్గుతాయి. ముఖ్యంగా ఇన్ ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు.

**క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా..**

ఈ మిశ్రమంలో ఉండే యాంటీ



ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. తేనెలో నానబెట్టిన ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం వల్ల ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించవచ్చు. దీంతో కణాలకు నష్టం జరగకుండా అడ్డుకోవచ్చు. దీని కారణంగా గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా ఉంటాయి. ఈ మిశ్రమాన్ని తింటుంటే సహజసిద్ధమైన డిమల్సెంట్‌గా పనిచేస్తుంది. అంటే దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తుందన్నమాట. గొంతులో గరగర, గొంతు నొప్పి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ ఉల్లిపాయలు జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతాయి. దీంతో జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సీజనల్ వ్యాధులకు చెక్..**

తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలను తింటుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా కొందరికి దగ్గు, జలుబు, జ్వరం తరచూ వస్తుంటాయి. అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా కోలుకుంటారు. రోగాలు త్వరగా తగ్గుతాయి. గాయాలు, పుండ్లు సైతం త్వరగా మానిపోతాయి. ఈ మిశ్రమం రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. షుగర్ అధికంగా ఉన్నవారు ఇలా తేనెలో నానబెట్టిన ఉల్లిపాయలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ తగ్గిపోతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. పలు క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఇలా తేనెలో నానబెట్టిన ఉల్లిపాయ మిశ్రమం మనకు అనేక రకాలుగా పనిచేస్తుంది.

# క్రీడలు



## వర్షం వల్ల ముందే ముగిసిన ఆట..



స్పోర్ట్స్ న్యూస్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):టీమిండియా–ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు మూడో రోజు ఆటకు వర్షం ఆటంకం కలిగించింది. దీంతో నిర్ణీత సమయం కంటే కాస్త ముందుగానే అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఆదివారం నాటి మూడో రోజు ఆట పూర్తయ్యేసరికి భారత్ 23.5 ఓవర్లు ఆడి రెండు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. అంతకు ముందు ఇంగ్లండ్ 465 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ కంటే 96 పరుగుల ఆధిక్యంలో ఉంది.

కాగా భారత్– ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా శుక్రవారం మొదటి టెస్టు ఆరంభమైన విషయం తెలిసిందే. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆతిథ్య ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. గిల్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులకు ఆలౌట్ అయింది.

భారత తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (101), కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (147)లతో పాటు.. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ (134) సెంచరీతో చెలరేగాడు. మిగతా వారిలో ఓపెనర్ కేఎల్ రాహుల్ (42) ఒక్కడే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నాలుగేసి వికెట్లు కూల్చగా.. షోయబ్ బషీర్, బ్రైడన్ కార్స్ ఒక్కో వికెట్ తీశారు.

ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ టీమిండియాకు దీటుగా బదులిచ్చింది. ఓపెనర్ బెన్ డకెట్ (62) అర్ధ శతకంతో రాణించగా.. ఓలీ పోప్ (106) శతకొట్టాడు. మరోవైపు.. హ్యారీ బ్రూక్ 99 పరుగులతో రాణించాడు. మిగతా వాళ్లలో జేమీ స్మిత్ 40, క్రిస్ వోక్స్ 38 పరుగులతో ఆకట్టుకున్నారు. ఫలితంగా ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.

భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లతో చెలరేగగా.. ప్రసిద్ కృష్ణ మూడు, సిరాజ్ రెండు వికెట్లు దక్కించుకున్నారు. ఈ క్రమంలో ఆరు పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా మూడో రోజు ఆట ముగిసే సరికి మొత్తంగా 96 పరుగుల లీడ్‌లో ఉంది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) ఈసారి నిరాశపరచగా.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ 30 పరుగులు చేశాడు. ఓపెనర్ కేఎల్ రాహుల్ 47, కెప్టెన్ గిల్ 6 పరుగులతో క్రీజులో ఉన్నారు.

## టీమ్ఇండియా 600 స్కోరు దాటాల్సింది..

### ఇలాంటి అవకాశం మళ్లీ రాదు: గంగూలీ



స్పోర్ట్స్ న్యూస్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):ఇంగ్లండ్‌తో తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసే అవకాశాన్ని టీమ్ఇండియా జారవిడుచుకుంది. రెండో రోజు ఆటలో పట్టువిడిచింది. ఒక దశలో స్కోరు 430/3కి చేరడంతో.. 600 పరుగుల మార్కును దాటేలా కనిపించింది. అయితే.. రెండో రోజు 41 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి 471కే ఆలౌట్ అయ్యింది. ఆశించిన మేర తొలి ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు రాకపోవడంపై మాజీ కెప్టెన్ గంగూలీ స్పందించాడు.

టీమ్ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 600 పరుగులు చేసే బలమైన స్థితిలోనే ఉందని గంగూలీ అభిప్రాయపడ్డాడు. ఇలాంటి అవకాశం మళ్లీ రాదన్నాడు. 'హెడ్డింగ్లీలో వాతావరణం పొడిగా ఉంటుందని ఎవరూ ఊహించలేదు. కానీ.. టీమ్ఇండియా 600 పరుగులు సాధిస్తే బాగుండేది. భారత్ ఈ మ్యాచ్ తప్పక గెలవాలి. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు" అని అన్నాడు.

ఇక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలపైనా దాదా స్పందించాడు. గంభీర్ ఎంపికలపై గంగూలీ విభేదించాడు. తుది జట్టులో ప్రసిద్ధ్ కృష్ణ బదులు అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక ఇంగ్లండ్ బౌలింగ్ విభాగంపైన గంగూలీ మాట్లాడుతూ.. వాళ్లు ఎక్కువగా షార్ట్ బంతులనే ఎంచుకున్నారని.. గిల్‌కు కూడా ఇలాంటి బంతులే వేశారని పేర్కొన్నాడు.

ఇక ఈ సిరీస్‌లో ఎవరు విజయం సాధిస్తారని గంగూలీని ప్రశ్నించగా.. దానిపై ఇప్పుడే అంచనాకు రావడం తొందరపాటే అవుతుందని పేర్కొన్నాడు.

## అభిషేక్ విధ్వంసం.. 33 బంతుల్లోనే సెంచరీ!

స్పోర్ట్స్ న్యూస్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):మధ్యప్రదేశ్ లీగ్ 2025లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వీరాభిమాని అభిషేక్ పాఠక్ విధ్వంసం సృష్టించాడు. ఈ మెగా టోర్నీలో భాగంగా శనివారం మాధవరావు సింధియా క్రికెట్ స్టేడియం వేదికగా జబల్‌పూర్ రాయల్ లయన్స్, బుందేల్‌ఖండ్ బుల్స్ జట్లు తలపడ్డాయి.



ఈ మ్యాచ్‌లో బుందేల్‌ఖండ్ బుల్స్‌కు ప్రాతినిధ్యం వహించిన అభిషేక్ పాఠక్.. కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి అందరిని ఆశ్చర్యపరిచాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అభిషేక్.. ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేశాడు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మైదానంలో బౌండరీల వర్షం కురిపించాడు.

అతడిని ఆపడం ఎవరిని తరం కాలేదు. అభిషేక్ ఓవరాల్‌గా 48 బంతుల్లో15 సిక్సర్లు, 7 ఫోర్ల సాయంతో 133 పరుగులు చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ కరణ్ తహిలియానితో కలిసి మొదటి వికెట్‌కు 178 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అతడి విధ్వంసకర ఇన్నింగ్స్ ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన బుందేల్‌ఖండ్ బుల్స్ 246 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో జబల్‌పూర్ జట్టు 227 పరుగులకే పరిమితమైంది. దీంతో 19 పరుగుల తేడాతో బుందేల్‌ఖండ్ విజయం సాధించింది.

“నేను 13 ఏళ్ల వయస్సు నుంచి క్రికెట్ ఆడటం మొదలుపెట్టాను. ఇప్పటివరకు అండర్-16, అండర్-19, అండర్-23 స్థాయిలో మధ్యప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాను. అంతేకాకుండా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కూడా ఆడాను నా ఈ ప్రయాణంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొన్నాను.

నేను ఈ స్థాయికి చేరుకోవడానికి మద్దతుగా నిలిచిన నా తల్లిదండ్రులకు, నా శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు. సూర్యకుమార్ యాదవ్ అంటే నాకు ఎంతో ఇష్టం. సూర్యకుమార్ యాదవ్ లాగా స్థిరత్వం నేర్చుకోవాలనుకుంటున్నాను. ఆ దిశగా నేను నిరంతరం కృషి చేస్తున్నాను” అని మ్యాచ్ అనంతరం అభిషేక్ పాఠక్ పేర్కొన్నాడు. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడిన అభిషేక్.. 229 పరుగులు చేశాడు.

## ప్యాడ్లర్లకు నిరాశ.. మనికా, మానవ్ ఇంటి బాట



స్పోర్ట్స్ న్యూస్ ,22 జూన్ (క్రాంతి న్యూస్ ):వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) స్టార్ కంటెండర్ టోర్నీ రెండో అంచె పోటీలలో భారత స్టార్ ప్యాడ్లర్లు మనికా బాత్రా, మానవ్ ఠక్కర్‌కు ఆరంభ రౌండ్లలోనే నిరాశ ఎదురైంది. స్లోవేనియాలో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా శుక్రవారం రాత్రి ముగిసిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో మనికా.. 0-3 (9-11, 6-11, 4-11)తో హి ఝుజియ (చైనా) చేతిలో చిత్తుగా ఓడిపోయింది. తొలి రౌండ్‌లో 3-0తో ఫు యు (పోర్చుగల్)ను ఓడించిన మణికా.. చైనా అమ్మాయి ముందు తేలిపోయింది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో మానవ్ ఠక్కర్.. 0-3తో యు ఫి (చైనా) చేతిలో ఓడాడు. అంతకుముందు పురుషుల డబుల్స్‌లో మానవ్, మనుష్ షా జంట సైతం.. తొలి రౌండ్‌లో 1-3తో (10-12, 6-11, 11-8, 6-11)తో కొరియన్ ద్వయం కిమ్ మిన్హెక్-పార్క్ గంగ్హైన్ జోరు ముందు నిలువలేకపోయింది.

# మహేశ్ ఎంట్రీ సీక్వెన్స్ పై రాజమౌళి గ్రాండ్ ప్లాన్!



దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ ప్రాజెక్ట్‌పై, రోజులు గడుస్తున్న కొద్దీ కొత్త కొత్త రూమర్లు హల్‌చల్ చేస్తున్నాయి. హాలీవుడ్ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ పాన్ వరల్డ్ సినిమా కోసం ఇప్పటికే భారీ ప్రిపరేషన్స్ జరుగుతుండగా. తాజా సమాచారం ప్రకారం, వచ్చే షెడ్యూల్‌లో మహేష్ ఎంట్రీ సీక్వెన్స్‌ను చిత్రీకరించేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు.

ఈ ఎంట్రీ సీన్‌లో ప్రియాంక చోప్రా కూడా పాల్గొననుందని టాక్. వీరిద్దరి పాత్రల పరిచయాన్ని ఈ సీక్వెన్స్‌లోనే రివీల్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు కథ దిశను కూడా ఈ సీన్‌లోనే ప్రేక్షకులకు చూపించనున్నారని సమాచారం. విజువల్స్, స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ హుక్ అన్నిటినీ కలిపి ఈ ఎంట్రీలో హైలైట్‌గా నిలవనుందట. ఇక కథ విషయానికి వస్తే.. ఇటీవల విజయేంద్ర ప్రసాద్ ఇచ్చిన ఇంటర్వ్యూలో.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా రచయిత విల్బర్ స్మిత్‌కు పెద్ద అభిమానులం. ఆయన రచనలు మాకు ఎంతో ఇన్‌స్పిరేషన్ ఇచ్చాయి. ఈ సినిమా కథ కూడా ఆయన నవలల బేస్ మీదనే రూపొందించాం' అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో సినిమా ఓ అడ్వెంచర్ థ్రిల్లర్ గా ఉండబోతున్న తెలుస్తోంది.

# విజయ్ దేవరకొండ పై ఎస్సి ,ఎస్టీ అట్రాసిటీ కేసు

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ పై ఎస్సి ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. ఇటీవల జరిగిన సూర్య నటించిన రెట్రో ప్రీ రిలీజ్ ఈవెంట్ కు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఆ వేడుకలో విజయ్ గిరిజనులను తీవ్రవాదులతో పోల్చాడు. విజయ్ దేవరకొండ కామెంట్స్ వివాదానికి దారి తీశాయి. దాంతో విజయ్ దేవరకొండపై కేసు నమోదు చేయాలని రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేసారు గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ అశోక్ కుమార్ నాయక్.

పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో 'హీరో సూర్య నటించిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ దేవరకొండ మా గిరిజనుల మనోభావాలు దెబ్బతీసేలా, తీవ్రంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా, మినిమమ్ కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారు. అనే వ్యాఖ్యల ద్వార మా గిరిజన సమాజాన్ని అవమానపరిచారు. అంతేకాకుండా మమ్మల్ని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చేలా వాఖ్యానించడం జరిగింది. ఈ వ్యాఖ్యలు మా గిరిజనుల ఆత్మ గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఇలాంటి వాఖ్యలు Scheduled Castes and Schduled Tribes (Prevention of Atrocities) Act, 1989 ప్రకారం శిక్షార్హమైనవిగా పరిగణించబడతాయి. కావున విజయ్ దేవరకొండ పై తక్షణమే ఎస్సి ,/ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకోని మా గిరిజన సమాజానికి న్యాయం చేస్తారని గాఢంగా నమ్ముతున్నాము' అని పేర్కొన్నారు.



గిరిజన సంఘాల ఫిర్యాదుతో విజయ్ దేవరకొండపై కేసు నమోదు చేసారు రాయదుర్గం పోలీసులు.

# స్పీడు మీదున్న హీరోయిన్.. ఏకంగా 5 సినిమాలు రిలీజ్



ఇప్పటి వరకు రష్మిక స్పీడుకే ఫిదా అయిపోతుంటే. ఆమెనే మించిపోతుంది కేరళ కుట్టి అనశ్వర రాజన్. సూపర్ శరణ్య, నేరు, గురువాయిర్ అంబలనడయల్ లాంటి డబ్బింగ్ చిత్రాలతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైంది అనశ్వర. చిన్న వయస్సులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ మల్లు బ్యూటీ ఇప్పుడు కేరళలో బిజీయెస్ట్ అండ్ సక్సెస్ ఫుల్ హీరోయిన్. చిన్న బడ్జెట్ అండ్ లేడీ ఓరియెంట్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్సయ్యింది.

ఈ ఏడాది రేఖా చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అనశ్వర. ఈ ఆరు నెలల కాలంలో ఐదు సినిమాలను దించేసి మాలీవుడ్ ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురి చేస్తోంది. ఈ తరం హీరోయిన్లలో ఈమెలా సూపర్ ఫాస్ట్‌గా సినిమాలు చేసిన ముద్దుగుమ్మ మరొకరు లేరనే చెప్పాలి. హిట్స్, ఫ్లాప్స్‌తో సంబంధం లేకుండా దూసుకెళుతోంది. రేఖా చిత్రం తర్వాత వచ్చిన ఎన్ స్వాంతమ్ పుణ్యాలం, పైంకిలీ పెద్దగా సందడి చేయలేకపోయాయి. మిస్ అండ్ మిస్టర్ బ్యాచ్‌లర్ సోసో అనిపించుకుంది. రీసెంట్లీ రిలీజైన వ్యాసన సమేతమ్ బంధుమిత్రాదికల్‌తో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కింది అనశ్వర. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సినిమాను ప్రముఖ దర్శకుడు విపిన్ దాస్ తో కలిసి టాలీవుడ్ ప్రొడ్యూసర్ సాహు గారపాటి నిర్మించారు. ఇక అనశ్వర రాజన్ చేతిలో రెండు, మూడు ప్రాజెక్టులున్నాయి. వాటిల్లో ఒకటి సెవెన్ జై జీ బృందావన్ కాలనీ సీక్వెల్. ఈ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుంది. ఏడాదికి మినిమం మూడు నాలుగు చిత్రాలను దించేసే భవిష్యత్తులో స్టార్ హీరోయిన్ స్టేటస్ కు చేరుకునేందుకు పరుగులు పెడుతోంది.

# పరమ్ సుందరి పలకరించేది ఆగస్టులో?



పరమ్ సుందరి గా త్వరలో ప్రేక్షకుల్ని పలకరించడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ యువ కథానాయిక జాన్వీ కపూర్. ఆమె, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో 'దస్వీ' ఫేమ్ దర్శకుడు తుషార్ జలోటా తెరకెక్కిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుగుతున్న ఈ సినిమాను వచ్చే నెల 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించింది చిత్రబృందం. తాజాగా ఇప్పుడీ 'పరమ్ సుందరి' రాకకు ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. జులైలో సినిమాల విడుదలలు ఎక్కువగా ఉండడం వల్ల దీన్ని ఆగస్టులో థియేటర్లలోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. దినేశ్ విజన్ నిర్మాత. ప్రస్తుతం జాన్వీ జాబితాలో 'పెద్ది', 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' లాంటి చిత్రాలున్నాయి.

# ప్రేమలు బ్యూటీకి బర్త్‌డే విషెస్ తెలిపిన 'డ్యూడ్' టీమ్



ప్రేమలు సినిమాతో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది మల్లు బ్యూటీ మమితా బైజు. ఈ భామ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఆమె ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం డ్యూడ్ . ఈ సినిమాకు కీర్తిశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. 'లవ్ టుడే' 'డ్రాగన్' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. నేడు మమితా బైజు బర్త్‌డే కావడంతో ఆమెకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. కొత్త పోస్టర్‌ని పంచుకుంది. ఈ సినిమాలో మమితా కురల్ అనే పాత్రలో నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com